TRIDASA Rise Where life shines

మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

ఏప్రిల్, 2026 సంపుటి 15 , సంచిక 11

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc

TRIDASA Brightening lives





TRIDASA
Rise
Where life shines
HYDERABAD
TRIDASA
Brightening lives
WHERE FAMILY LIFE FINDS ITS SPACE.
Low-density living Only 92 homes per acre.
More of what you pay for is yours Only 23% common area
Elevated, but never overwhelming 17 floors
Well-developed yet serene location In the heart of Nallagandla, Hyderabad
A 55,000 sq. ft. clubhouse and amenities designed for every generation.
Artist's Impression
3 BHK also available starting from just ₹1.42 Cr.*
TG RERA No: P02400009596 | GHMC No: 5170/GHMC/SLP/2025-BP
Experience Centre: Plot No. 683/A, Near State Bank of India, Nallagandla-Tellapur Road, Hyderabad, Telangana-500133. | www.tridasa.in
958 1612 333
sales@tridasa.in
*T&C Apply
Disclaimer: All images used are for illustrative purposes only and do not represent the actual size, features, specifications, fittings, and furnishings. The developer reserves the right to make revisions/alterations, at it's absolute discretion, without any liability whatsoever.




మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

ఏప్రిల్, 2026 సంపుటి 15 , సంచిక 11

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc







దేశ వ్యాప్తంగా 5 రాష్ట్రాల ఎన్నికలు...బిజెపి ప్రచారం లాభించేనా? 4వ పేజీలో...



అమరావతి చట్టబద్ధత పై ... ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపిన కూటమి ఎంపీలు 10 వ పేజీలో...



వైభవంగా భద్రాచల సీతారాముల కల్యాణం.. 8వ పేజీలో...



వైభవంగా తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్ (TANTEX) ఉగాది-2026 ఉత్సవాలు 15 వ పేజీలో...



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మెగా కన్వెన్షన్ 2026 కు ఆహ్వానించిన టిటిఏ టీం 11వ పేజీలో...



పెద్దికి ప్లస్‌పాయింట్‌లు ఎక్కువే...! 18 వ పేజీలో...



తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (TAL) ఉగాది వేడుకలు 12 వ పేజీలో...

# దేశ వ్యాప్తంగా 5 రాష్ట్రాల ఎన్నికలు...బిజెపి ప్రచారం లాభించేనా?



**దేశంలో ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అస్సాం, కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ మరియు పుదుచ్చేరి (కేంద్రపాలిత ప్రాంతం) లలో శాసనసభ ఎన్నికలు జరగనున్నాయి. భారత ఎన్నికల సంఘం (ECI) షెడ్యూల్ ప్రకారం, పోలింగ్ ఏప్రిల్ 9, 2026న ప్రారంభమై, ఏప్రిల్ 23 మరియు 29 తేదీలలో (పశ్చిమ బెంగాల్) జరుగుతుంది.మే 4 న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఏప్రిల్ 9, 2026 (అస్సాం, కేరళ, పుదుచ్చేరి),ఏప్రిల్ 23, 2026(తమిళనాడు),ఏప్రిల్ 23 మరియు 29 ఏప్రిల్ ( పశ్చిమ బెంగాల్) 5 రాష్ట్రాల శాసనసభ ఎన్నికలతో పాటు గోవా, గుజరాత్, కర్ణాటక, మహారాష్ట్ర, నాగాలాండ్ మరియు త్రిపురలలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు కూడా ఏప్రిల్‌లో జరగనున్నాయి**

**కేరళలో...**



ఇటీవల ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఇతర నాయకులు చేసిన ప్రచారం వల్ల బిజెపిపై ప్రజలు మొగ్గు చూపినట్లే కనిపిస్తోందని బిజెపి నాయకులు అంటున్నారు. ప్రధాని మోదీ కేరళ రాజధాని తిరువనంతపురంలో ఇటీవల రోడ్ షోలో పాల్గొన్నారు. జనం భారీ ఎత్తున తరలివచ్చారు. వీధులు కిక్కిరిసిపోయాయి. నగరం జనసంద్రాన్ని తలపించింది. మోదీ ఓపెన్ టాప్ వాహనంలో ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. బీజేపీ అభ్యర్థులు పాలుపంచుకున్నారు. ఒకటిన్నర కిలోమీటర్ల మేర సాగిన మోదీ రోడ్ షో అంచనాలకు మించి విజయవంతం కావడంతో బీజేపీలో ఉత్సాహం నెలకొంది. కేరళలో ఎల్‌డీఎఫ్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడానికి కౌంట్‌డౌన్ మొదలైందని తేల్చిచెప్పారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే అధికారంలోకి రాబోతోందని ధీమా వ్యక్తంచేశారు. కేరళ రాష్ట్రం పథనంతిట్ట జిల్లాలోని తిరువల్లలో అసెంబ్లీ ఎన్నికల ప్రచార సభలో మోదీ ప్రసంగించారు. రాష్ట్రంలో వామపక్షాల పాలనకు వీడ్కోలు చెప్పాల్సిన సమయం వచ్చేసిందన్నారు. ఎల్‌డీఎఫ్‌ను ఓడించడమే ధ్యేయంగా బీజేపీ కార్యకర్తలు శ్రమిస్తున్నారని చెప్పారు. ఈశాన్యంలోని ఏడు రాష్ట్రాలకు గాను ఆరు రాష్ట్రాలతోపాటు గోవాలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో అద్భుతంగా అభివృద్ధి చేశామని తెలిపారు. అదే తరహాలో కేరళలోనూ అభివృద్ధి చేసి చూపిస్తామని ప్రకటించారు. కేరళలో ప్రగతికి ఎన్నెన్నో అవకాశాలు ఉన్నప్పటికీ ఇతర రాష్ట్రాలతో పోలిస్తే వెనుకంజలోనే ఉండిపోయిందని ప్రధానమంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో కనీస మౌలిక సదుపాయాలు కూడా లేవన్నారు. ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ ప్రభుత్వాలు కేరళను పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని మండిపడ్డారు. రాష్ట్రంలో బీజేపీ ఒక్కసారి కూడా అధికారంలోకి రాకపోయినప్పటికీ ఇక్కడి అభివృద్ధికి కేంద్రం నుంచి సహకారం అందిస్తూనే ఉన్నామని గుర్తుచేశారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం ఇచ్చిన నిధుల కంటే ఐదు రెట్లు ఎక్కువ నిధులు ఇచ్చామని తెలిపారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వ విధానాలతో ప్రధానంగా మహిళలే అత్యధికంగా లబ్ధి పొందారని వెల్లడించారు. కేరళలో ప్రగతికి అవినీతి, మతతత్వం అతిపెద్ద అవరోధాలుగా మారాయన్నారు. అవి తొలగిపోవాలంటే ఎల్‌డీఎఫ్‌ను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

**అస్సాంలో...**



ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ విమర్శల జడి కురిపించారు. "పాకిస్తాన్‌కు అనుగుణంగా కాంగ్రెస్ నడుచుకుంటోంది. తాజా ఘటనలే ఇందుకు సాక్ష్యం" అన్నారు. అస్సాంలోని బార్పేట, హోజాయ్, దిబ్రూగఢ్‌లలో మోదీ ఎన్నికల సభల్లో ప్రసంగించారు. "2016 సర్జికల్ దాడులు మొదలు సిందూర్ దాకా మనం చేపట్టిన ప్రతి ఆపరేషన్‌లోనూ కాంగ్రెస్ పాక్‌కే వంతపాడుతోంది. పాక్ ఎజెండాకే విలువిస్తోంది. దశాబ్దాల తరబడి మాజీ సైనికులకు వన్‌ర్యాంక్--వన్ పెన్షన్ విధానం అమలు చేయకుండా కాంగ్రెస్ మాజీ సైనికులకు ద్రోహంచేసింది. మేం వచ్చాక రూ.1.24 లక్షల కోట్లను నేరుగా వాళ్ల బ్యాంక్ ఖాతాలో జమచేశాం. రాహుల్‌గాంధీ ప్రేమ దుకాణాలు తెరిచానని గొప్పగా చెప్పుకుంటారుకానీ వాస్తవానికి ఆయన అబద్ధాల దుకాణాలు, అవమానకర షాప్‌లు తెరిచారు. ప్రజల నుంచి బీజేపీ భూములు లాక్కుందని ఆరోపిస్తారుగానీ నేషనల్ హెరాల్డ్, రాజీవ్‌గాంధీ చారిటబుల్ ట్రస్ట్ తదితరాల గుప్పిట్లో ఎంత భూమి ఉందో చెప్పరు. కాంగ్రెస్ హయాంలో అస్సాంలో గుంతలు పడ్డ రోడ్లపై వాహనాలు కూడా సరిగా నడపలేని దుస్థితి. మేం ఏకంగా యుద్ధ విమానాలు అత్యవసరంగా ల్యాండ్ అయ్యేంత పటిష్టంగా రోడ్లు నిర్మించాం"అంటూ మోరాన్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్ రహదారిని ఉద్దేశించి మోదీ చెప్పారు.

**పశ్చిమ బెంగాల్‌లో...**

పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ 'మహా





జంగిల్‌రాజ్'ను నడిపిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. రాష్ట్రంలో ఈసారి అసెంబ్లీ ఎన్నికలు అధికార పార్టీ సృష్టించిన భయానికి, బీజేపీ ఇస్తున్న భరోసాకు మధ్య జరుగుతున్నాయని తేల్చిచెప్పారు. ఉత్తర బెంగాల్‌లోని కూచ్‌బెహార్‌లో ఎన్నికల ప్రచార సభలో మోదీ ప్రసంగించారు. మాల్దా జిల్లాలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) విధుల్లో ఉన్న జ్యుడీషియల్ అధికారులపై అల్లరి మూకలు దౌర్జన్యానికి దిగి, నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండించారు. తృణమూల్ కాంగ్రెస్ పాలనలో శాంతి భద్రతలు పూర్తిగా దిగజారాయని ఆరోపించారు. చొరబాటుదార్లను ఇక్కడి పాలకులు ఓటు బ్యాంకుగా మార్చుకున్నారని ధ్వజమెత్తారు. అధికార పార్టీ ప్రోద్బలంతోనే పొరుగుదేశం నుంచి జనం అక్రమంగా వలస వస్తున్నారని, దాంతో స్థానికంగాజనాభా నిష్పత్తిలో విపరీతమైన మార్పులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. చొరబాటుదార్ల వల్ల ఎన్నో సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. జ్యుడీషియల్ అధికారులకు కూడా రక్షణ లేకపోతే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఈ అరాచక ప్రభుత్వం ప్రజలను కాపాడుతుందన్న విశ్వాసం లేదని తేల్చిచెప్పారు. తృణమూల్ కాంగ్రెస్ మహా జంగిల్‌రాజ్‌కు మాల్దా ఘటనే నిదర్శనమని పేర్కొన్నారు. బెంగాల్‌లో శాంతి భద్రతలకు అంత్యక్రియలు నిర్వహించడానికి అధికార పార్టీ కంకణం కట్టుకుందని దుయ్యబట్టారు. కట్‌మనీ, అవినీతికి మారుపేరైన తృణమూల్ కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించాలని, అభివృద్ధి చేసి చూపించే బీజేపీని గెలిపించాలని బెంగాల్ ప్రజలకు మోదీ పిలుపునిచ్చారు.

**తమిళనాడు...**

234 అసెంబ్లీ స్థానాలున్న తమిళనాడులోఅధికార పీఠాన్ని



కైవసం చేసుకోడానికి రాజకీయ పార్టీలు పోటీ పడుతున్నాయి. తమిళనాడు గడ్డపై ఐదు దశాబ్దాలుగా డీఎంకే, అన్నాడీఎంకేల మధ్యే సాగిన ముఖాముఖి పోరు సినీ నటుడు విజయ్ ఎంట్రీతో త్రిముఖ పోరుగా మారింది. ఐదేళ్ల పాలన తర్వాత అధికార డీఎంకేకు భిన్నమైన సవాళ్లు ఎదురవుతున్నాయి. ముఖ్య మంత్రిగా స్టాలిన్ తన మార్కును చూపే ప్రయత్నం చేసిన ప్పటికీ, కొన్ని అంశాలు ఇటు రాజకీయ నేతల్లో, అటు ప్రజల్లో ప్రతికూల వాతావరణం కన్పిస్తోంది.హాతిధికారంలో ఉన్న డీఎంకే ఈ ఎన్నికల్లో గెలిచి సత్తాచాటాలని భావిస్తోంది. సీఎం స్టాలిన్ తన పాలనా తీరును ప్రజలు ఆదరిస్తారనే విశ్వాసంతో ఉన్నారు. సినీ నటుడు విజయ్ తమిళ వెట్రి కళగం పార్టీతో తమిళనాడు రాజకీయాల్లో మార్పులు చోటుచేసుకున్నాయి.


THE TRILIGHT
Kokapet, Neopolis, Hyderabad
WE HAVE CHANGED
THE GAME
The Height of Luxury
Crosses the Atlantic
The USA Premiere April & May
Seattle, WA, 25th & 26th April
Boston, MA, 17th May
Santa Clara, CA, 18th & 19th April
Ashburn VA, 4th April
Dublin, CA , 12th April
Sunnyvale, CA, 11th April
Raleigh, NC, 2nd & 3rd May
Charlotte, NC, 8th April
Cumming, GA, 5th April
Frisco, Dallas, TX, 9th, 10th & 16th May

# మహా సిటీ

RNI APTEL/2010/34498

Voume:15 April : 2026 Issue:11

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Associate Editor
**Kalidevi Madhavi**

Manager Advertising
**K Pavan Kumar**
**M Venkat Rao**

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44


# ప్రవాస భారతీయులకు వంశీ ఉగాది పురస్కారాలు



వంశీ ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఇచ్చే ప్రతిష్టాత్మక ఉగాది పురస్కారాలలో భాగంగా, ఈ పరాభవ నామ సంవత్సర ఉగాదికి వివిధ దేశాల తెలుగు సంస్థలనుండి సాంస్కృతిక కళారంగ విభాగాలలో విభిన్న సేవలు అందిస్తున్నవారికి "వంశీ సీల్వెల్ ప్రవాస భారతీయ ఉగాది పురస్కారాలు" ఆదివారం హైదరాబాద్ త్యాగరాయ గానసభలో అందజేశారు. ప్రముఖ సినీ నటులు డా. రాజేంద్ర ప్రసాద్, నటీమణులు సంగీత, మంజుభార్గవి, దర్శకులు రేలంగి నరసింహారావు, సినీకవి వనమాలి మరియు ప్రముఖ సాహితీవేత్తలు, రచయితలు, వివిధ రంగాల కళాకారులు కూడా ఈ ప్రతిష్టాత్మక ఉగాది పురస్కారాలతో వేదికపై సత్కరించబడ్డారు. ఇటువంటి వంశీ వేదికపై మా 'శ్రీ సాంస్కృతిక కళాసారథి' సంస్థ ప్రధాన కార్యనిర్వాహక వర్గ సభ్యురాలు, రచయిత్రి రాధిక మంగిపూడికి "సభా భారతి" బిరుదు ప్రదానం జరగడం, మా సంస్థ సభ్యులైన యడవల్లి శేషు కుమారి శాస్త్రీయ సంగీతంలోనూ, తంగిరాల సౌభాగ్యలక్ష్మి లలిత సంగీత రంగంలోనూ, పావని చిలువేరు సాహిత్య రంగంలోను ఉగాది పురస్కారాలను అందుకోవడం మాకెంతో గర్వకారణం" అని సింగపూర్ నుండి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కవుటూరు రత్నకుమార్ పేర్కొన్నారు. యూకే నుండి డా. బాబురావు చౌదరి చాపరాల ఉ భారతి దంపతులు, హాంకాంగ్ నుండి జయ పీసపాటి, ఖతార్ నుండి సాహిత్య జ్యోత్స్న కొలిపాక, యూఏఈ నుండి శ్రీకాంత్ చిత్తర్వు, శ్రీనివాస లింగం, సౌదీ అరేబియా నుండి కొనేరు ఉమామహేశ్వరరావు, అనిల్ కుమార్ కడించెర్ల, అమెరికా నుండి శ్రీనివాస్ గూడూరు, వాణి దిట్టకవి, జయరాం ఎర్రమిల్లి తదితరులు కూడా ఈ పురస్కారాలను అందుకున్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , డా.కె వి రమణాచారి ఐఏయస్, హైదరాబాద్ దూరదర్శన్ కేంద్రం హెడ్ కామేశ్వరి, డా. వంశీ రామరాజు మరియు ఇతర అతిథుల చేతుల మీదుగా ఈ పురస్కార ప్రదాన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.











WE HAVE CHANGED
THE GAME
THE TRILIGHT
Rise With 9
@NEOPOLIS
RERA NO. - P02400009942
The Height of Luxury
Crosses
the Atlantic
The USA Premiere April & May
3303-5777 SQFT
Starting From ₹3.92 CR
www.risewith9.com
9998996997




# వైభవంగా భద్రాచల సీతారాముల కల్యాణం..రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించిన ముఖ్యమంత్రి

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తిరుకల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా ఈ వేడుకలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. స్వామి వారిని దర్శించుకుని ఆశీర్వచనం తీసుకున్నారు.

మిథిలా స్టేడియంలో జరిగిన ఈ తిరుకల్యాణ మహోత్సవంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క , వాకిటి శ్రీహరి ఇతర ప్రజా ప్రతినిధులు, డీజీపీ బి.శివధర్ రెడ్డి, ఉన్నతాధికారులతో పాటు అశేషంగా భక్తులు పాల్గొన్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ విస్తరణ కోసం తొలిదశ రూ. 351 కోట్లతో అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి గారు భూమిపూజ నిర్వహించారు. ఇందులో రూ. 180 కోట్లతో ఆలయ విస్తరణ, మౌలిక సదుపాయాల కల్పన, రూ. 96 కోట్లతో ఆలయ పరిసరాల అభివృద్ధి, రూ. 75 కోట్లతో గోదావరి ఘాట్ అభివృద్ధి వంటి పనులు చేపట్టనున్నారు.

# హైదరాబాద్‌ను గ్లోబల్ సినీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి..గద్దర్ ఫిలిం అవార్డుల వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





తెలంగాణ కేంద్రంగా చలనచిత్ర పరిశ్రమల అభివృద్ధి చెందడానికి, సినిమాలకు సంబంధించి అవసరమైన అన్ని రకాల అనుమతుల కోసం సింగిల్ విండో విధానం అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఐటీ, ఫార్మా పరిశ్రమలకు కేంద్రంగా ఉన్నట్టుగానే హైదరాబాద్‌ను గ్లోబల్ సినీహబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు. హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లో నిర్వహించిన తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డుల TGFA బహూకరణ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు, పలువురు ఎంపీలు, సలహాదారులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ చైర్మన్ దిల్ రాజు, చిత్ర పరిశ్రమకు చెందిన దిగ్గజాలు మెగాస్టార్ చిరంజీవి, కమల్ హాసన్, అక్కినేని నాగార్జున, రామ్ చరణ్, మాధురి దీక్షిత్,ఖుష్బు, జెనీలియా, జయసుధతో పాటు దర్శకులు, నిర్మాతలు, నటీనటులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఐటీ, ఫార్మా తరహాలోనే సినిమా రంగాన్ని ఒక పరిశ్రమగా గుర్తించి ప్రోత్సహించాలన్న ఆలోచన చేసిన కారణంగానే రాష్ట్రంలో గత పదేళ్లుగా ఆగిపోయిన నంది అవార్డుల స్థానంలో గద్దర్ పేరుతో అవార్డులను పునరుద్ధరించాం. ఆగిపోయిన 10 ఏళ్ల అవార్డులనూ బహూకరించాం.

రెండో విడతగా నిర్వహించుకుంటున్న ఈ కార్యక్రమంలో అవార్డు గ్రహీతలందరికీ తెలంగాణ ప్రభుత్వం తరపున ప్రత్యేక అభినందనలు. గద్దర్ సినిమా అవార్డులను ప్రధానం చేయడం తెలంగాణ ప్రభుత్వం ఒక బాధ్యతగా భావించింది.

ఒకప్పుడు చెన్నై నుంచి హైదరాబాద్‌కు సినిమా పరిశ్రమ తరలిరావడానికి ఎన్టీఆర్, అక్కినేని నాగేశ్వర రావు, రామానాయుడు, కృష్ణ తీవ్రమైన కృషి చేశారు. చార్మినార్‌కు నాలుగు మినార్లు ఎలాగో తెలుగు సినిమా పరిశ్రమ తరలి రావడానికి ఈ నలుగురు విశేషంగా కృషి చేశారు.

సినీ కార్మికుల కోసం నటుడు ప్రభాకర్ రెడ్డి తన సొంత స్థలాన్ని ఇళ్లు కట్టుకోవడానికి దానమిచ్చారు. పరిశ్రమలో ఏ సమస్య వచ్చినా, సంక్షోభం వచ్చినా పరిష్కరించడానికి దర్శకుడు దాసరి నారాయణ రావు గారు చేసిన కృషి గుర్తుచేసుకోవలసిన అవసరం ఉంది. రామోజీరావు గారు రామోజీ ఫిల్మ్సిటీ స్థాపించడంతో




హైదరాబాద్‌లో సినిమా పరిశ్రమ శాశ్వతంగా వేళ్లూనుకోవడానికి కారణమైంది.

హిందీ, తమిళ్, కన్నడ, మలయాళం, తెలుగు అని కాకుండా పాన్ ఇండియా - భారతీయ సినిమా ఒక గ్లోబల్ హబ్‌గా పరిశ్రమ మొత్తం ఒకే గొడుగు కిందకు వచ్చి గొప్ప సినిమాలు అందించాల్సిన అవసరం ఉంది. హాలీవుడ్ సినిమాలను సైతం హైదరాబాద్ నగరానికి ఆహ్వానించి ఇక్కడి నుంచే నిర్మించేలా ఉన్నతంగా తీర్చిదిద్దుకుందాం.

ఓటీటీ ప్లాట్ ఫామ్ లో దిగ్గజ సంస్థ Netflix ఐలైన్ హైదరాబాద్ తన కేంద్రాన్ని ప్రారంభించింది. నెట్‌ఫ్లిక్స్ రాకతో హైదరాబాద్‌కు హాలీవుడ్ వచ్చినట్టే. అంతర్జాతీయ స్థాయిలో ఇక్కడ సినిమాల నిర్మాణం కోసం సింగిల్ విండో విధానం అమలు చేస్తాం. అందుకు త్వరలోనే ఒక ప్లాట్‌ఫామ్ క్రియేట్ చేస్తాం అన్నారు.

ప్రత్యేక విభాగంలో కొణిదెల చిరంజీవి (ఎన్టీఆర్ జాతీయ పురస్కారం), సింగీతం శ్రీనివాస రావు (బీఎన్ రెడ్డి ఫిల్మ్ అవార్డు), చలసాని అశ్వినీదత్ (నాగిరెడ్డి -- చక్రపాణి అవార్డు), సుద్దాల అశోక్ తేజ (డాక్టర్ సి. నారాయణరెడ్డి అవార్డు), జయసుధ (అక్కినేని నాగేశ్వరరావు అవార్డు), ఆర్ నారాయణ మూర్తి (కాంతారావు అవార్డు), అక్కినేని రమేష్ ప్రసాద్ (రఘుపతి వెంకయ్య అవార్డు), కమల్ హాసన్ (పైడి జైరాజ్ అవార్డు), ఉత్తమ నటుడు నాగ చైతన్య(తండేల్), ఉత్తమ నటిగా రష్మిక మందన్న (ది గర్ల్ ఫ్రెండ్)లతో పాటు వివిధ కేటగిరీల్లో విజేతలకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రం, నగదు బహుమతిని అందించారు.


CRE CRESCENT
Building Permission No: 1/C20/00309/2022
TG RERA Registration No: P02500004515 rera.telangana.gov.in
CANDEUR
Build with Honesty
A Landmark Ready to Welcome You
Smart Investment
Grand Returns
PAY 50% NOW 50% ON POSSESSION
LIMITED OFFER
AVAILABLE ON SELECT UNITS ONLY.
T&C Apply*
Price Revision Soon
HANDOVER STARTED
1824 - 2656 SQ. FT.
3 BHK LUXURY HOMES
62,000 SQ. FT. CLUBHOUSE
1.85 CR* ONWARDS
CLUB CRESCENT
Clubhouse Amenities:
• Table Tennis
• Billiards
• Yoga Room
• Steam & Sauna Room
• Restaurant
• Conference Room
• Gym
• Home Theater
• Spa & Saloon
• Work Stations
• Grand Entry
• Barbecue Zone
• Aerobic & Dance Room
• Indoor Swimming Pool
+91 70260 17211
Serilingampally, near Gachibowli, Hyderabad.
Scan for Website





# ఆంధ్రప్రదేశ్ అనకాపల్లిలో అర్సెలార్ మిట్టల్- నిప్పాన్ స్టీల్ పరిశ్రమకు శంకుస్థాపన


అర్సెలార్ మిట్టల్- నిప్పాన్ స్టీల్ పరిశ్రమకు శంకుస్థాపన అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. 20 నెలల్లోనే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో ఆర్సెలార్ మిట్టల్- నిప్పాన్ స్టీల్ పరిశ్రమ ఏర్పాటును సాకారం చేసి చూపించాం. ఈ భారీ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా లక్ష మంది యువతకు ఉ ద్యోగాలు వస్తాయి. ఈ ప్రాజెక్టు సాకారం కావటంలో కృషి చేసిన ఆదిత్య మిట్టల్, మంత్రి నారా లోకేష్‌ను అభినందిస్తున్నా. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసం భూమిని ఇచ్చిన రైతులందరికీ ధన్యవాదాలు తెలియచేస్తున్నాను అని అన్నారు.

నక్కపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుతో పాటు డిప్యూటీ సీఎం పవన్ పవన్ కళ్యాణ్ , కేంద్ర మంత్రులు కుమారస్వామి, శ్రీనివాసవర్మ, శాసనసభ స్పీకర్ సి హెచ్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు నారా లోకేష్, శ్రీమతి వంగలపూడి అనిత, కొండపల్లి శ్రీనివాస్,టీ జీ భరత్, కె అచ్చెన్నాయుడు, శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి, కొల్లు రవీంద్ర, ఎంపీ సీఎం రమేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, ఎమ్మెల్యేలు, నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నక్కపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమానికి ముందు అక్కడ ఏర్పాటు చేసిన ఎక్స్పీరియన్స్ సెంటర్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిలకించారు. AM/NS ఇండియా ప్లాంట్ కు సంబంధించిన వివరాలు, ఉక్కు రంగంలో AM/NS ఇండియా సంస్థ సాధించిన ప్రగతి వంటి అంశాలపై వీడియో ప్రజెంటేషన్‌ను కూడా చూశారు.

# అమరావతి చట్టబద్దత పై ... ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపిన కూటమి ఎంపీలు






ఆంధ్రప్రదేశ్ ఐటీ మంత్రి నారా లోకేష్ మరియు కూటమి ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీ తో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి లోక్ భలో ఆమోదం పొందిన నేపథ్యంలో ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. లోకేష్ ప్రధానిని శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా మోదీ లోకేష్ కి కంగ్రాట్స్ చెప్పారు. తరువాత లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను లోకేష్, ఎంపీలు కలిశారు. సభలో బిల్లు పెట్టి ఆమోదం పొందేందుకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ అమరావతి చట్టబద్దత బిల్లుపై పార్లమెంటులో జరిగిన చర్చ మొత్తం టీవీలో చూశాను. ఉత్కంఠ రేపింది. అమరావతి చరిత్ర-సంస్కృతి, ఆవశ్యకత సభ్యులు వివరిస్తుంటే ఒక ఆంధ్రుడిగా రోమాలు నిక్కబొడుచుకున్నాయి. కేంద్ర ప్రభుత్వం, దేశంలోని వివిధ పార్టీలు మద్దతుగా నిలవడం ఐదుకోట్ల ఆంధ్ర ప్రజల ఆకాంక్షకు అద్దం పట్టింది. లోక్ సభ వేదికగా అమరావతి గొప్పతనం దేశమంతటికీ మరోసారి పరిచయమైంది. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధినీ ఆపలేరు నా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ శాశ్వతం, నా రాజధాని అమరావతి అజరామరం అన్నారు.

# అమెరికాలో ఐటీ పారిశ్రామికవేత్తలతో APTS ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ భేటీ



అమెరికాలోని న్యూజెర్సీలో జరిగిన ఐటీ సర్వ్ లో ఐటీ పారిశ్రామికవేత్తలతో సమావేశమైన ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఐటీ పారిశ్రామికవేత్తలను మన్నవ మోహన కృష్ణ కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఐటీ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఏపీలో ఐటీ విప్లవం రాబోతుంది. గూగుల్, క్వాంటం వ్యాలీ ప్రాజెక్టు లతో అద్భుత అవకాశాలు వస్తున్నాయి. పెట్టుబడులకు ఏపీ ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తుందని, ఏపీలో కంపెనీలు ఏర్పాటు చేస్తే రాష్ట్రం అభివృద్ధి చెందడంతో పాటు యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. మీకు కావలసిన అన్ని అనుమతులు, మౌలిక సదుపాయాలు ప్రభుత్వం తరపున సమకూర్చు తామని మోహన్ కృష్ణ భరోసా ఇచ్చారు. మన్నవ మోహన కృష్ణ విజ్ఞప్తికి ఐటీ పారిశ్రామికవేత్తలు సానుకూలంగా స్పందించి, ఏపీ అభివృద్ధిలో భాగస్వాములు కావటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూజెర్సీ ఐటీ సర్వ్ ప్రెసిడెంట్ రమేష్ గార్లపాటి మరియు ఐటీ సర్వ్ ప్రతినిధులు, తెలుగు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.




# వాషింగ్టన్ లో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

అమెరికా రాజధాని వాషింగ్టన్ డి.సి (వర్జీనియా) ప్రాంతంలో 44వ తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా భాను మాగులూరి మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ తెలుగుదేశం పార్టీని నడిపిస్తున్నారని అన్నారు. 1982 మార్చి 29న స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించారని తెలిపారు. తెలుగు దేశం పార్టీ ఆవిర్భావానికి ముందు, ఆ తరువాత అనే విధంగా తెలుగునాట ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో పార్టీ విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిందని అన్నారు. సమాజంలో ఆనాడు నెలకొని ఉన్న రాజకీయ అనిశ్చితి, అసమానతలను తొలగించి బడుగు, బలహీన వర్గాల వారికి అధికార ఫలాలు దక్కేలా టీడీపీ చేసిందని అన్నారు. పార్టీ ఏర్పాటు తరువాత ఎన్టీఆర్ తొమ్మిది నెలల పాటు రాష్ట్రంలో అవిశ్రాంతంగా పర్యటించి ప్రజలను చైతన్య పరిచారని గుర్తు చేశారు. ఇది గిన్నిస్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో సైతం నమోదయ్యిందని చెప్పారు. దేశంలో సంక్షేమ రాజ్యానికి ఎన్టీఆర్ ఆద్యులని చెప్పారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని నినదించి పేదలకు కూడు, గూడు, గుడ్డ అందించారని అన్నారు. తెలుగుదేశం 44 ఏళ్ళ ప్రస్థాన వేడుకల్లో మరో శతాబ్దం రాష్ట్రానికి, దేశానికి పార్టీ మార్గదర్శకంగా నిలవాలని కోరుకుంటున్నామని చెప్పారు. సమకాలీన పరిస్థితులలో సంక్షోభాలు ఎన్ని ఎదురైనా వెన్నుచూపని, త్యాగధనులైన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం, బలగం అని తెలిపారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ రాష్ట్ర శాసనసభలో చేసిన తీర్మానం చరిత్రలో మైలురాయిగా నిలిచిపోతుందని కార్యక్రమంలో పాల్గొన్న పలువురు అభిప్రాయపడ్డారు. ఈ పరిణామాన్ని ఆహ్వానిస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యశస్వి బొద్దులూరి, సుధీర్ కొమ్మి, సాయి బొల్లినేని, రవి అడుసుమిల్లి, సాయిశ్రీనివాస రెడ్డి భూమిరెడ్డి, రాగూర్, వెంకటేశ్వర్రావు సామినేని, కిషోర్ కొడాలి, రామకృష్ణ ఇంటూరి, కృష్ణమోహన్ జంపాల, వినీల్ శ్రీరామినేని, మురళికృష్ణ కట్ల, హనుమంతరావు కూచి, రమేష్ రావిపూడి, సీతారామారావు, గోవర్ధన్ పాల్గొన్నారు.



# రాజధాని అమరావతి చట్టబద్ధతపై అమెరికాలోని బే ఏరియాలో NRIల సంబరాలు

బే ఏరియా మిల్పిటాస్ పట్టణంలో చట్టబద్ధమైన రాజధానిగా అమరావతి ఏర్పడటం పట్ల NRI లు ప్లకార్డ్స్ తో ప్రదర్శన జరిపి అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంచుకొని ఆనందాన్ని వ్యక్తం చేసారు. ఉత్తర అమెరికా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతేక ప్రతినిధి కోమటి జయరాం పిలుపు మేరకు అమెరికా వ్యాప్తంగా NRI లు అందరూ పండుగ వాతావరణం లో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ, అమరావతి అంటే కేవలం రాజధాని మాత్రమే కాదు 5 కోట్ల ఆంధ్రుల భవిష్యత్ అని తెలిపారు. అమరావతి ఉద్యమానికి సరికొత్త నిర్వచనం చెప్పి అమరావతి రైతులు చరిత్ర సృష్టించారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా రాజధాని మార్చడం సాధ్యంకాదు అని, పార్లమెంట్ లో చేసిన చట్టం స్పష్టం చేసిందని తెలిపారు.

వెంకట్ కోగంటి మాట్లాడుతూ అమరావతికి చట్ట బద్ధత ప్రజా విజయం గా అభివర్ణించారు. రైతుల పోరాటాలకు, త్యాగాలకు ఇది ప్రతిరూపంగా నిలుస్తుందన్నారు. అమరావతే రాజధాని అని దేశ వ్యాప్తంగా ప్రజలు, అన్ని రాజకీయ పక్షాలు మద్దతు తెలియచేసారు. కానీ ఒక్క వైసీపీ పార్టీ మాత్రం వ్యతిరేకించడం దురదృష్టకరం. జగన్ మోహన్ రెడ్డికి ఇంకా బుద్ధి రాలేదు. అమరావతి పై విద్వేషాన్ని , విషాన్ని కక్కుతున్నాడని అన్నారు. బే ఏరియా లో అమరావతి ఉద్యమానికి మద్దతుగా అనేక రూపాల్లో సహాయ సహకారాలు అందించామన్నారు. అమరావతి శాశ్వత రాజధానిగా ఏర్పడం ద్వారా తెలుగు ప్రజల కలలు సాకారమయ్యాయి అన్నారు. ఈ కార్యక్రమాన్నీ విజయ్ గుమ్మడి సమన్వయ పరిచారు. ఈ కార్యక్రమంలో శ్రీని వల్లూరిపల్లి, బిర్యానీ జంక్షన్ వెంకట్, మోహన్ మల్లంపాటి, జగదీష్ గింజుపల్లి, భాస్కర్ అన్నే, విజయ్ రెడ్డి జెట్టి. శ్రీనివాస్ వట్టికూటి, సతీష్ అంబటి, తిరుపతిరావు వలివేటి, రవి కిరణ్ యేలేటి, నరేందర్ రెడ్డి యెన్నంరెడ్డి, రాంబాబు మానుకొండ, కిశోర్ తాడికొండ, హరి సన్నిధి, యశస్వి మాధవ, చెంద్రశేఖర్ , అనంతరాం, వంశి కందుల, మహేంద్ర కూచిపూడి, మురళి సురం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మెగా కన్వెన్షన్ 2026 కు ఆహ్వానించిన టిటిఏ టీం



Telangana American Telugu Association (TTA) టీం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా టిటిఏ అసోసియేషన్ ప్రెసిడెంట్ నవీన్ రెడ్డి మల్లిపెద్ది మరియు ఇతర అసోసియేషన్ సభ్యులు ముఖ్యమంత్రిని కలిసి మెగా కన్వెన్షన్ 2026కు రావలసిందిగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రి టిటిఏ ఆహ్వానానికి సానుకూలంగా స్పందించారని మరియు కన్వెన్షన్ విజయవంతం కావాలని ఆకాంక్షించారని టిటిఏ నాయకత్వ సభ్యులు తెలిపారు. మెగా కన్వెన్షన్ లో భాగంగా తెలంగాణలోని ప్రముఖ రాజకీయ నాయకులను, మంత్రులను, సినిమా ప్రముఖులను, వ్యాపారవేత్తలను కలిసి మెగా కన్వెన్షన్ కు రావలసిందిగా ఆహ్వానిస్తున్నారు.





# తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (TAL) ఉగాది వేడుకలు

తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (టీఏఎల్) 21వ వార్షికోత్సవంతో పాటు ఉగాది వేడుకలు పశ్చిమ లండన్‌లోని ఎస్ కె ఎల్ పి సి, నార్త్ హాల్ట్ లో వైభవంగా నిర్వహించారు. నుంచి వందలాది తెలుగు కుటుంబాలు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కన్వీనర్ వాసుదేవ రెడ్డి, చైర్మన్ రవి సబ్బా ఆధ్వర్యంలో విజయవంతంగా సాగింది. లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డును లార్డ్ నాగరాజు(ఉదయ్ నాగరాజు)కి అందించారు. హౌస్ ఆఫ్ లార్డ్స్‌కు ఆయన నియామకంతో పాటు కృత్రిమ మేధస్సు రంగంలో ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ ఈ పురస్కారం ప్రదానం చేశారు. సంగీత దర్శకుడు వందేమాతరం శ్రీనివాస్ ప్రత్యేక సంగీత విభావరి అలరించింది. ఆయన సంగీత సేవకు గానూ కల్చరల్ ఎక్సెలెన్స్ పురస్కారాన్ని ప్రదానం చేశారు. జానపద కళాకారులు రెలరే గంగా, నల్గొండ గద్దర్ -- కాసాల నర్సన్నల జానపద ప్రదర్శన ఆకట్టుకుంది. గాయకులు అఖిల్ చంద్ర, శ్రీనికా మహతి సాంప్రదాయ--ఆధునిక గీతాలతో ప్రేక్షకులను అలరించారు. కార్యక్రమానికి యాంకర్ రవి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ట్రస్ట్ బోర్డు సభ్యులు అనిల్ అనంతుల, కిరణ్ కప్పేట, అశోక్ మడిశెట్టి, రవి మోచెర్ల, శ్రీదేవి అలెద్దుల, వెంకట్ నీల, సత్య పెడిరెడ్డి, మాజీ ఛైర్‌పర్సన్లు శ్రీధర్ మెడిచెట్టి, శ్రీధర్ సోమిశెట్టి, శ్రీధర్ వనం, భారతి కందుకూరి, సత్యేంద్ర పగడాల, రవీందర్ రెడ్డి గుమ్మకొండ, రవి వాస, లక్ష్మణ్ కోట, రాయ్ బొప్పన, శ్రీహరి అరిగె, పవన్ తిరునగరి, సునీత అరిగె, మాధవి తొటకూరు, ఉమ అనంతుల, బిందు పుట్లూరు, మురళి కోటలు సహకరించారు. ముఖ్య అతిథిగా ఎంపీ సీమా మాల్హోత్రా టీఏఎల్ వార్షిక పత్రిక మా తెలుగు 2026 ను ఆవిష్కరించారు. పత్రిక సంపాదకుడు వంశీ మోహన్ సింగలూరిని ఈ సందర్భంగా సన్మానించారు. త్వరలో ప్రారంభం కానున్న క్రికెట్ సీజన్ టీ 20 టీఏఎల్ ప్రీమియర్ లీగ్ ( టీపీఎల్)ను కూడా ప్రకటించారు. ఛైర్మన్ రవి సబ్బా మాట్లాడుతూ ఉగాది మన సాంస్కృతిక మూలాలనే గాక భవిష్యత్ తరాలకు ఆ పరంపరను అందించే బాధ్యతను గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. కన్వీనర్ వాసుదేవ రెడ్డి ఈ వేడుక విజయవంతం కావడానికి సహకరించిన వాలంటీర్లకు ధన్యవాదాలు తెలిపారు.





# హ్యూస్టన్ లో ఘనంగా టీసీఏ స్వర్ణోత్సవ ఉగాది ఉత్సవాలు

మన తెలుగు కల్చరల్ అసోసియేషన్ (టీసీఏ) గోల్డెన్ జూబిలీ వసంతంలోకి అడుగుపెడుతున్న వేళ హ్యూస్టన్‌లో ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గాయకులు అనిరుధ్ సుస్వరం, మనోజ్ఞ బెల్లంకొండ తమ అతిథులను గాత్రంతో మంత్రముగ్ధులను చేశారు. ఉగాది పచ్చడి, శ్రీరామనవమి ప్రత్యేకమైన బెల్లం పానకం, రుచికరమైన విందు భోజనం అతిథులందరికీ మధురానుభూతిని అందించాయి. సమాజ శ్రేయస్సు కోరే పెద్దలను, భావి తరాలకు భాషను





నేర్పుతున్న తెలుగు బడి ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఉగాది పురస్కారాలతో సత్కరించారు. రచయిత చిట్టెన్ రాజు, రవి తామిరిస, రాజశేఖర్ యలమంచిలి, రత్న పాప, దీప్తి పెండ్యాల, కల్యాణ్ చివుకుల, రాజశేఖర్ చప్పిడి ఈ వేడుకకు విచ్చేసి తమ సందేశాలను అందించారు. ఆగస్టు 7, 8 తేదీల్లో జరగనున్న టీసీఏ స్వర్ణోత్సవ సంబరాల కోసం జితేందర్ రెడ్డి పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన సన్నాహక కమిటీల పరిచయ కార్యక్రమం జరిగింది. ప్రస్తుత అధ్యక్షురాలు యాదిగిరి రెడ్డి నాయకత్వంలోని ఎగ్జిక్యూటివ్ టీమ్‌కు ఆహూతులు అభినందనలు తెలియజేశారు. ఈ వేడుకకు స్థానిక తెలుగువారు భారీగా తరలివచ్చారు.







# పెన్సిల్వేనియాలోని వెస్ట్ చెస్టర్‌లో ఘనంగా తానా (TANA) మిడ్ అట్లాంటిక్ ఉగాది వేడుకలు

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్ అట్లాంటిక్ విభాగం వారు పరాభవ నామ సంవత్సరపు ఉగాది వేడుకలను పెన్సిల్వేనియాలోని వెస్ట్ చెస్టర్ ఈస్ట్ హైస్కూల్ లో వైభవంగా నిర్వహించి తెలుగువారి వైభవాన్ని మరోసారి చాటిచెప్పారు. ఈ వేడుకలను తిలకించేందుకు దాదాపు 1800 మందికిపైగా తెలుగువాళ్ళు కుటుంబ సమేతంగా వచ్చారు. తానా బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి, మిడ్ అట్లాంటిక్ ప్రాంతీయ ప్రతినిధి ఫణి కంతేటి, తానా బెనిఫిట్ కోఆర్డినేటర్ వెంకట్ సింగు, మరియు సతీష్ తుమ్మల మార్గదర్శకత్వంలో తానా మిడ్ అట్లాంటిక్ బృందం ఈ ఉగాది వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించింది.

ఈ ఉగాది వేడుకలు మధ్యాహ్నం 3.45 నుంచి ప్రారంభమయ్యాయి. తొలుత ప్రార్థనతో కార్యక్రమాలను ప్రారంభించారు. సంప్రదాయమైన ఉగాది పంచాంగ శ్రవణం వచ్చినవారిని ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో భాగంగా వచ్చినవారికి ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు.

స్థానిక కళాకారుల నృత్య ప్రదర్శనలు, ఇండియన్ ఐడల్ స్టార్ అనిరుధ్ సుస్వరం సంగీత విభావరి ఆకట్టుకుంది. తానా ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ కె.పి. సోంపల్లి ఈ వేడుకల్లో చేసిన పౌరాణిక ఏకపాత్రాభినయం ఆకట్టుకుంది.

ఈ వేడుకలకు ఎలైట్ స్పాన్సర్లుగా డాక్టర్ నాయుడు మరియు డాక్టర్ ప్రమీల మోటుపల్లి, తిరుమల్ మునుకుంట్ల, సుబ్రహ్మణ్యం ఒసూరు, రామకృష్ణ తాడిసెట్టి, ప్రీమియర్ మరియు ప్లాటినం స్పాన్సర్లు, స్టాల్స్ నిర్వాహకులు, యూత్ వాలంటీర్లు, మరియు నిధుల సేకరణలో చురుగ్గా పాల్గొన్న తానా మిడ్ అట్లాంటిక్ గర్ల్స్ క్లబ్ కు నిర్వాహకులు విశేష కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ వేడుకకు గ్రాండ్ స్పాన్సర్‌గా వ్యవహరించి పండుగ శోభను పెంచిన తెలంగాణ స్పైసెస్ కిచెన్ కు నిర్వాహకులకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా శ్వేత కొమ్మోజి వ్యవహరించి తన వాక్చాతుర్యంతో,హుందాతనంతో వేడుకను ఆకట్టుకునేలా చేశారు.

ఈ సందర్భంగా బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి మాట్లాడుతూ, తెలుగు సంస్కృతీ సంప్రదాయాలను గుర్తుకు తెచ్చేలా కార్యక్రమాన్ని నిర్వహించిన మిడ్ అట్లాంటిక్ టీమ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన కళాకారులకు, వాలంటీర్లకు, స్పాన్సర్లకు, గౌరవనీయ-ులైన అతిథులకు, కమ్యూనిటీ సభ్యులకు, పెద్దలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

తానా ట్రెజరర్ రాజా కసుకుర్తి, న్యూజెర్సీ ప్రాంతీయ ప్రతినిధి సుధీర్ నరెపాలేపు, మరియు న్యూయార్క్ ప్రాంతీయ ప్రతినిధి శ్రీనివాస్ భర్తవరపు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో వారిని తానా మిడ్ అట్లాంటిక్ బృందం ఘనంగా సత్కరించింది. ఈ ఉగాది కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఇటీవల తానా మిడ్ అట్లాంటిక్ వారు ఏర్పాటు చేసిన చెస్ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ట్రోఫీలను అందజేశారు.

అదనంగా, ఉగాది వేడుకల స్ఫూర్తిని మరియు అద్భుతమైన క్షణాలను అద్భుతంగా చిత్రీకరించిన శ్రీ అరవింద్ నాగిళ్ల , హిరాక్లిక్స్ ఫోటోగ్రఫీకి తానా మిడ్ అట్లాంటిక్ టీమ్ తరఫున హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.













# సింగపూర్‌లో ఘనంగా ఉగాది పండుగ 2026 నిర్వహణ

సింగపూర్‌లోని తెలుగు వాసులు ఈ ఏడాది ఉగాది పండుగను సంప్రదాయానికి అనుగుణంగా, ఆత్మీయంగా మరియు వైభవంగా జరుపుకున్నారు. మార్చి 19, 20, 2026 తేదీలలో ఈ ఉత్సవాలు చాంగీ రామర్ దేవాలయం, సెంగ్‌కాంగ్ మురుగన్ దేవాలయం, యిషున్ మహా మారియమ్మన్ దేవాలయం మరియు శ్రీ శ్రీనివాస పెరుమాళ్ దేవాలయాల్లో ఘనంగా నిర్వహించబడ్డాయి.

ప్రత్యేకంగా, టీమ్ శివ ప్రసాద్ సభ్యులు మొదటిసారిగా నాలుగు దేవాలయాల్లో ఒకేసారి ఉగాది వేడుకలను నిర్వహించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా భక్తులకు ఉగాది పచ్చడి మరియు ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమం ద్వారా భక్తి, ఆనందం, ఐక్యత మరియు సాంప్రదాయాల పట్ల గౌరవం మరోసారి ప్రతిఫలించింది. సమాజంలోని సభ్యులంతా ఒక కుటుంబంలా కలిసి పండుగను జరుపుకోవడం అందరి హృదయాలను ఆనందంతో నింపింది.

ఈ ఉత్సవాల ద్వారా సాంప్రదాయం, సంస్కృతి, భక్తి మరియు ఐక్యత మరింత బలపడగా, ప్రతి కుటుంబానికి సంతోషం, ఆరోగ్యం, శాంతి కలగాలని ఆకాంక్ష వ్యక్తమైంది.

# టోక్యోలో తెలుగు అసోసియేషన్ ఆఫ్ జపాన్ (TAJ) ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుకలు



జపాన్‌లోని టోక్యో నగరంలోని కొమత్సుగావా (Komatsugawa) పార్క్‌లో ఉగాది పండుగను భారతీయులు ఘనంగా నిర్వహించారు. విదేశాల్లో నివసిస్తున్నప్పటికీ, భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకుంటూ ఈ వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జపాన్‌కు చెందిన స్థానికులు కూడా పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉగాది సందర్భంగా సంప్రదాయం ప్రకారం ఉగాది పచ్చడిని తయారు చేసి, దాని ప్రాముఖ్యతను పాల్గొన్న వారికి వివరించారు. అలాగే రాశి ఫలాలను వినిపిస్తూ కొత్త సంవత్సరానికి సంబంధించిన విశేషాలను పంచుకున్నారు. అనంతరం వివిధ రకాల వంటకాలతో విందు ఏర్పాటు చేసి అందరూ కలిసి భోజనం చేశారు.

పిల్లల కోసం బ్యాగ్ జంపింగ్ వంటి వినోదాత్మ పోటీలు నిర్వహించగా, పెద్దల కోసం టగ్ ఆఫ్ వార్ వంటి క్రీడా కార్యక్రమాలు నిర్వహించారు.

కార్యక్రమం అనంతరం కొత్తగా వచ్చిన కుటుంబాలు పరస్పరం పరిచయం చేసుకుని, విదేశాల్లో భారతీయ సంప్రదాయాలను ఎలా కొనసాగించాలన్న దానిపై చర్చించారు. ఈ వేడుకల ద్వారా సమాజంలో ఐక్యత మరింత బలపడిందని నిర్వాహకులు తెలిపారు. వివిధ దేశాల ప్రజలు కలిసి సంస్కృతులను పంచుకోవడం ద్వారా పరస్పర అవగాహన పెరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన TAJ(Telugu association of Japan) కమిటీ సభ్యులకు, అలాగే పాల్గొన్న అందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# నార్వే తెలుగు సంఘం ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలు - ఉగాది సంబరాలు




నార్వే తెలుగు సంఘం(ఎన్ టిఎ) ఆధ్వర్యంలో దశమ వార్షికోత్సవం, ఉగాది వేడుకలు సందడిగా సాగాయి. ఓస్లో నగరంలో నిర్వహించిన ఈ దశాబ్ది ఉత్సవాలు ప్రవాస భారతీయుల సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పాయి. ఈ కార్యక్రమానికి అకెర్షస్ కౌంటీ డిప్యూటీ మేయర్ ఓలే జాకబ్ జోహన్సెన్, నార్వేలోని భారత రాయబార కార్యాలయ సెకండ్ సెక్రటరీ ఎస్.మాగేష్ కుమార్, ఆస్కర్ మేయర్ లెనె కాన్రాడి అతిథులుగా విచ్చేశారు. 350 మందికి ప్రవాస తెలుగు వారు ఈ వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులతో పాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు తమ అభినందనలను వీడియో సందేశంలో పంపించారు.

స్థానిక ప్రవాస చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు, స్టాక్‌హోమ్ అలెన్ స్కూల్ ఆఫ్ డాన్సెస్ ప్రదర్శన, నాట్య కళాభారతి డాక్టర్ సరళకుమారి కూచిపూడి నృత్యం, ముద్ర డాన్స్ అకాడమీ ప్రదర్శన ఆకట్టుకున్నాయి. ఈ పదేళ్ల ప్రయాణంలో తోడ్పాటునందించిన పాత కార్యవర్గ బోర్డు సభ్యులకు ప్రత్యేక మెమెంటోలు ఇచ్చి ఘనంగా సత్కరించారు. తెలుగు సంస్కృతిని విదేశీ గడ్డపై పది కాలాల పాటు పదిలపరుస్తున్న నార్వే తెలుగు సంఘాన్ని అతిథులు కొనియాడారు.





## తెలంగాణ కల్చరల్ సొసైటీ, సింగపూర్ (TCSS) ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుకలు

తెలంగాణ కల్చరల్ సొసైటీ, సింగపూర్ (TCSS) ఆధ్వర్యంలో పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు ఇక్కడి పోటోన్గ్ పాసిర్ లోని శ్రీ శివ దుర్గ ఆలయంలో మార్చి 19న ఎంతో ఘనంగా జరిగాయి. శ్రీ పరాభవ నామ సంవత్సరంలో అందరికి మంచి జరగాలని ఉగాది పర్వదినాన సొసైటీ సభ్యులు ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. వేడుకల్లో భాగంగా శ్రీ పేరి కృష్ణ శర్మ గారు పంచాంగ శ్రవణం చేశారు. ఆ తరువాత ప్రత్యేకంగా వ్రాయించిన గంటల పంచాంగాన్ని సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ గంటల పంచాంగాన్ని ప్రముఖ పంచాంగ కర్తలు పండిత శ్రీ బుట్టే వీరభద్ర దైవజ్ఞ (శ్రీ శ్రీశైల దేవస్థాన ఆస్థాన సిద్ధాంతి) గారు సిద్ధం చేయడం జరిగింది. ఈ వేడుకల్లో 300పైగా ప్రవాస తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వాసులు పాల్గొన్నారు. వేడుకల్లో పాల్గొన్న వారందరికి సాంప్రదాయ ఉగాది పచ్చడి,పులిహోర, దద్దోజనం మొదలగు ప్రసాదం పంపిణి చేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తలుగా ప్రాంతీయ కార్యదర్శులు సంతోష్ వర్మ మాదారపు, భాస్కర్ నడికట్ల, శశిధర్ ఎర్రమ రెడ్డి, ఉపాధ్యక్షులు నల్ల భాస్కర్, దుర్గ ప్రసాద్ , సంతోష్ కుమార్ జూలూరి మరియు ప్రశాంత్ బసిక, ఉపాధ్యక్షురాలు సునీత రెడ్డి మిర్యాల, ప్రధాన కార్యదర్శి బొందుగుల రాము మరియు కార్యవర్గ సభ్యులు పెరుకు శివ రామ్ ప్రసాద్ మొదలగు వారు ఉన్నారు. సంబరాల్లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి TCSS అధ్యక్షులు గడప రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి బొందుగుల రాము, కోశాధికారి నంగునూరి వెంకటరమణ, సంస్థాగత కార్యదర్శి కాసర్ల శ్రీనివాస రావు, ప్రాంతీయ కార్యదర్శులు బొడ్ల రోజా రమణి, రవి కృష్ణ విజాపూర్ మరియు కార్యవర్గ సభ్యులు శివ ప్రసాద్ ఆవుల, భాస్కర్ రావు పులిగిళ్ల, విజయ మోహన్ వెంగళ, ప్రవీణ్ మామిడాల, సతీష్ పెసరు, మణికంఠ రెడ్డి, రావుల సుగుణాకర్ రెడ్డి మరియు చల్ల కృష్ణ మొదలగు వారు భక్తులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

ముఖ్యంగా ఈ వేడుకలు ఘనంగా జరగడానికి చేయూత నందించిన మై హోమ్ బిల్డర్స్, కుమార్ ప్రాపర్టీస్ (ప్రాప్నెక్స్) సింగపూర్, ASBL కన్స్ట్రక్షన్ కంపెనీ, సరిగమ గ్రాండ్ ఇండియన్ రెస్టారెంట్, వజ్రా రియల్ ఎస్టేట్ కన్స్ట్రక్షన్ అండ్ డెవలప్మెంట్ కంపెనీ, ఏపీజే అభిరామి, ఏపీజే జువెల్లర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఎవోల్వ్, ఏ వి ఏం కన్స్ట్రక్షన్ అండ్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు సౌజన్య డెకార్స్ గార్లకు సొసైటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వైభవంగా తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్ (TANTEX) ఉగాది-2026 ఉత్సవాలు




Telugu Association of North Texas (TANTEX) ఆధ్వర్యంలో 2026 ఉగాది పండుగను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం రాధ కృష్ణ టెంపుల్ లో ఆదివారం, ఏప్రిల్ 5, 2026న జరిగింది. ఈ వేడుకలకు భారీ సంఖ్యలో తెలుగు కుటుంబాలు హాజరై పండుగను ఆనందంగా జరుపుకున్నారు. కార్యక్రమం సంప్రదాయ పూజలతో ప్రారంభమై, పంచాంగ శ్రవణం, ఉగాది పచ్చడి, పానకం వంటి ఆచారాలతో కొనసాగింది. కార్యక్రమం 2026 సాంస్కృతిక చైర్ అనిత వేమిరెడ్డి స్వాగత సందేశంతో ప్రారంభమైంది. అనంతరం నాన్-స్టాప్ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. సాంప్రదాయ ఉగాది విశేషాలను ప్రతిబింబిస్తూ పంచాంగ శ్రవణం, తెలుగు పద్య పోటీలు నిర్వహించబడ్డాయి. టాంటెక్స్ అధ్యక్షురాలు మాధవి లోకిరెడ్డి తన సందేశంలో సంస్థ అభివృద్ధి, భవిష్యత్ కార్యక్రమాలపై దృష్టి సారించారు. ఈ సందర్భంగా ఉగాది పురస్కారాలు ప్రదానం చేసి ప్రతిభావంతులను సత్కరించారు. అలాగే జాతీయ సంస్థలకు గుర్తింపునిచ్చి, స్పాన్సర్లకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ప్రత్యేక ఆకర్షణగా లైవ్ బ్యాండ్ "రీవైవల్" సంగీత ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది. అంతేకాకుండా, Anirudh Suswaram, Manojna Bellamkonda వంటి ప్రతిభావంతులైన కళాకారులు తమ ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. కార్యక్రమానికి యాంకర్లుగా మధురిమ వోడనాల మరియు రాధ పెటారు చక్కగా




నిర్వహణ చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ వేడుకలో సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు, సంగీత విభావరి వంటి అంశాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. కుటుంబ సమేతంగా వచ్చిన వారు పండుగను ఆనందంగా జరుపుకుంటూ తెలుగు సంప్రదాయాలను స్మరించుకున్నారు. టాంటెక్స్ అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ ఉత్సవం ద్వారా తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను యువతకు పరిచయం చేయడం లక్ష్యంగా ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు. చివరిగా, ఈ కార్యక్రమానికి సహకరించిన స్పాన్సర్లు, వాలంటీర్లు మరియు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ టాంటెక్స్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. చివరగా ఈవెంట్ కోఆర్డినేటర్ అర్పితా రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం అందరూ కలిసి భారత జాతీయ గీతాన్ని ఆలపిస్తూ ముగిసింది. ఈ ఉత్సవం ద్వారా తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు మరియు ఐక్యతను టాంటెక్స్ మరోసారి చాటిచెప్పింది.





# తెలుగు అసోసియేషన్ ఆఫ్ జపాన్ (TAJ) ఆధ్వర్యంలో టోక్యోలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

జపాన్‌లోని టోక్యో నగరం నిషిఓజిమ (Nishiojima) వేదికగా శ్రీరామనవమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరిగాయి. తాజ్ –తెలుగు అసోసియేషన్ ఆఫ్ జపాన్ (TAJ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి స్థానిక తెలుగు ప్రజలు మరియు భారతీయ కమ్యూనిటీ భారీ సంఖ్యలో హాజరయ్యారు.

కార్యక్రమ ముఖ్యాంశాలు:

శాస్త్రోక్త పూజా కార్యక్రమాలు: బ్రాహ్మణ పండితుల వేద మంత్రోచ్చారణల మధ్య శ్రీ సీతారాముల పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులందరూ అత్యంత భక్తితో ఈ పూజలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు.

ప్రసాద వితరణ మరియు భోజనాలు: పూజా కార్యక్రమం అనంతరం విచ్చేసిన భక్తులందరికీ ప్రత్యేకంగా ప్రసాద వితరణ మరియు సంప్రదాయబద్ధమైన భోజన ఏర్పాట్లు చేశారు. విదేశీ గడ్డపై ఉన్నప్పటికీ, మన పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించేలా ఈ భోజన కార్యక్రమం సాగింది. తెలుగు వారి ఐక్యత: టోక్యో మరియు పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న తెలుగు వారందరూ ఒకచోట చేరి ఈ వేడుకను జరుపుకోవడం విశేషం. మన సంస్కృతిని, సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే లక్ష్యంతో తాజ్ (TAJ) ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది.

సుదూర తీరంలో ఉంటూ శ్రీరామనవమి వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించినందుకు భక్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమ విజయానికి సహకరించిన తాజ్ ప్రతినిధులకు మరియు స్వచ్ఛంద సేవకులకు కృతజ్ఞతలు తెలిపారు.



# గ్లోస్టర్‌షైర్ ఆధ్వర్యంలో విజయవంతంగా సీతారామ కల్యాణం

గ్లోస్టర్‌లోని పేట్స్ గ్రామర్ స్కూల్‌లో ఇండియన్ కల్చర్ అసోసియేషన్ గ్లోస్టర్‌షైర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారామ కల్యాణ మహోత్సవం భక్తి, సంప్రదాయం, సమాజ ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. సీతారాముల దివ్య కల్యాణాన్ని స్మరించుకోవడంతో పాటు, విదేశాల్లో పెరుగుతున్న యువతకు భారత సంప్రదాయ విలువలను పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు.ఐసీఏజీ ఆధ్వర్యంలో గత ఐదేళ్లుగా సీతారామ కల్యాణాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. గతంలో హెచ్‌సీఏ సంస్థతో కలిసి హోలీ, శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమాల్లో యాదగిరిగుట్ట దేవస్థానం ప్రతినిధులు, యూకేటీఏ వంటి సంస్థలతో సమన్వయం చేయడం విశేషం. రాధా కల్యాణం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు కూడా విజయవంతంగా నిర్వహించారు. చిన్నజీయర్ స్వామి సేవాసంస్థ తరపున పెద్దసంఖ్యలో పిల్లలతో కలిసి హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. గ్లోస్టర్‌లో నిర్వహించిన సీతారామ కల్యాణం భక్తిపరంగానే కాక, సంస్కృతి పరిరక్షణలో కూడా ఓ ముఖ్యమైన అడుగుగా నిలిచిందని నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన భరతనాట్యం, కూచిపూడి నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. పిల్లలు ఆలపించిన భక్తి గీతాల కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణాన్ని చేకూర్చింది. యుద్ధాలు ఆగి, ప్రపంచ శాంతి నెలకొనాలని ఆకాంక్షిస్తూ సీతారామ కల్యాణ మహోత్సవం లో పిల్లలు, పెద్దలు కలిసి మూడుసార్లు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా సకలా ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకల్లో ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా 1200 మందికి పైగా భక్తులు పాల్గొన్నారు.

# యూకేలోని బర్మింగ్‌హామ్ లో ఘనంగా సీతారాముల కళ్యాణం



యూకేలోని బర్మింగ్‌హామ్ లో సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. అందంగా అలంకరించిన రామచంద్ర మూర్తిని ఒక పల్లకిలో, సీతమ్మ వారిని మరొక పల్లకిలో ఉంచి వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ పెళ్లి మండపానికి తీసుకొచ్చారు. స్త్రీలు ప్రత్యేకంగా నేచిన చీరలు ధరించి కోలాటాలతో స్వాగతం పలికారు. సీతారాముల పల్లకీలను ఎదురెదురుగా వుంచి అమ్మ వారి స్వామి వారి గుణ గణాలను తెలుపుతూ ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించారు. ముక్కురాల సిద్ధార్థ శర్మ కల్యాణంను వేదోక్తంగా నిర్వహించారు. పద్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ పూజా ఘట్టాన్ని వివరించారు. కల్యాణం అనంతరం పసందైన పెళ్లి భోజనం భక్తులకు వడ్డించారు. మాడుగుల నాగఫణి శర్మ ప్రవచనాలతో భక్తులను మంత్ర ముగ్ధలను చేశారు. ఇస్కాన్ బృందం సంకీర్తనలు ఆలపించారు.బ్రహ్మశ్రీ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి, లార్డ్ డిప్యూటీ లెఫ్ట్ నెంట్ సైమన్ టమ్మాన్, ఇండియన్ కౌన్సిలేట్ జనరల్ డా వేంకటాచలం విచ్చేసి కల్యాణ మహోత్సవంను వీక్షించారు. యూకే లో ఇలా సీతారాముల కళ్యాణం నిర్వహించడం ఇది 31వ సారి అని నిర్వాహకులు తెలిపారు. అందరిలో ఆద్యాత్మికత పెంపొందించేందుకు ఈ శ్రీరామ నవమి వేడుకలు నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. యూకే నుండి మొత్తం నాలుగు వేలకు పైగా భక్తులు ఈ వేడుకల్లో పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు.



# అట్లాంటాలో 'తానా' (TANA) 'సి.పి.ఆర్ అవగాహన మరియు శిక్షణ' కార్యక్రమానికి విశేష స్పందన





ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) వివిధ కార్యక్రమాలను కమ్యూనిటీకోసం ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. మార్చి 29న స్థానిక 'అకేషన్స' వేదికగా జరిగిన ఈ శిబిరానికి ఆ ప్రాంతంలో ఉన్న తెలుగువారు హాజరై ఆపత్కాలంలో చేయాల్సిన వైద్యచికిత్స చర్యలను తెలుసుకున్నారు.

హ్యాండ్స్-ఆన్ ప్రాక్టీస్ : ప్రముఖ వైద్యురాలు డాక్టర్ లలిత మేడెపల్లి తన బృందంతో కలిసి ఈ శిక్షణను అందించారు. గుండెపోటు వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక చికిత్సగా సి.పి.ఆర్ ఎలా చేయాలో ప్రత్యక్షంగా వివరించారు. 50 మందికి పైగా సభ్యులకు బొమ్మల ద్వారా హ్యాండ్స్-ఆన్ ప్రాక్టీస్ చేయించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి వైద్య సహాయం అందే వరకు ప్రాణం నిలబెట్టే ఈ నైపుణ్యంపై అందరికీ అవగాహన కల్పించారు.

నాయకత్వం సమన్వయం: తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి, ఈవీపీ శ్రీని లావుల ప్రోత్సాహంతో, ఉమెన్ సర్వీసెస్ కోఆర్డినేటర్ సోహిని అయనాల ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ సందర్భంగా తానా నాయకులు మాట్లాడుతూ, సమాజంలో ఆరోగ్య స్పృహ పెంచే ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఈస్ట్ రీజినల్ రిప్రజెంటేటివ్ శేఖర్ కొల్లు, ఫౌండేషన్ ట్రస్టీ మధుకర్ యార్లగడ్డ, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ భరత్ మద్దినేని, మాజీ అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు, సోషల్ వెల్ఫేర్ కోఆర్డినేటర్ సునీల్ దేవరపల్లి తదితరులు పాల్గొన్నారు.

ఈ శిక్షణ కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన స్థానిక తానా ప్రతినిధులు మాలతి నాగభైరవ, పూలని జస్టి, ఆర్ధక అన్నే, ఉప్పు శ్రీనివాస్, అనిల్ యలమంచిలి, కోటి కండిమల్ల, నరేన్ నల్లూరి, చైతన్య కొర్రపాటిల కృషిని నాయకత్వం అభినందించింది. వేదికను సమకూర్చిన కిషోర్ తాటికొండకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# అమెరికాలోని కొలంబస్ నగరంలో ఘనంగా శంకర నేత్రాలయ "మ్యూజిక్ అండ్ డ్యాన్స్ ఫర్ విజన్" కార్యక్రమం

శంకర నేత్రాలయ USA నిర్వహించిన "మ్యూజిక్ అండ్ డ్యాన్స్ ఫర్ విజన్" కార్యక్రమం 2026న ఒహాయో రాష్ట్రంలోని కొలంబస్ నగరంలో ఘనంగా జరిగింది. హయాట్స్ మిడిల్ స్కూల్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమం కళా వైభవంతో పాటు సేవా స్ఫూర్తిని ప్రతిబింబించింది. ఈ సంవత్సరంలో తొలి ఈవెంట్‌గా నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుమారు 400 మంది కమ్యూనిటీ సభ్యులు హాజరై విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా భారతదేశంలోని పేద ప్రజలకు కంటి శస్త్రచికిత్సలు అందించే "అడాప్ట్-ఎ-విలేజ్" కార్యక్రమానికి మద్దతు లభించింది.

మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైన ఈ వేడుకలో సేవ, కళ, సామాజిక బాధ్యతల సమ్మేళనం స్పష్టంగా కనిపించింది. బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సభ్యుడు అమర్ ఏమిరెడ్డి మాట్లాడుతూ, కొలంబస్ నగరం ఎప్పుడూ సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని, ఈ రోజు అందరం కలిసి అనేక మందికి కంటి వెలుగు అందించే లక్ష్యంతో ఏకమయ్యామని తెలిపారు. సంస్థ అధ్యక్షుడు బాలా రెడ్డి ఇందుర్తి మాట్లాడుతూ, వాలంటీర్ల సహకారం సంస్థ సేవా కార్యక్రమాలకు బలమని, కొలంబస్ చాప్టర్ అందిస్తున్న మద్దతు ఎంతో కీలకమని అన్నారు.

ప్రారంభ ప్రసంగాల అనంతరం వివిధ నృత్య సంస్థల కళాకారులు అద్భుత ప్రదర్శనలు అందించారు. త్రినయనీ ఆర్ట్స్, సాయి నృత్య సంగం, మయూజ్ మస్తి డ్యాన్స్ అకాడమీ, శ్రీ వెంకటేశ్వర డ్యాన్స్ ఇనిస్టిట్యూట్, నాట్యాలయం డ్యాన్స్ స్కూల్, సాయి ఆర్ట్ గ్రూప్ మరియు స్టైల్ ఎన్ గ్రేస్ వంటి సంస్థల నుంచి వచ్చిన ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. సాంప్రదాయ, జానపద మరియు సినీ నృత్యాల సమ్మేళనం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చివర్లో కంటి చూపు ప్రాముఖ్యతను తెలియజేసే నాటిక మరియు రజనీకాంత్ అనంతోజి నేతృత్వంలోని గ్రాండ్ ఫినాలే విశేషంగా ఆకట్టుకుంది.

సంగీత విభాగంలో చెన్నైకి చెందిన ప్లేబ్యాక్ గాయకుడు రాము మరియు గాయని అంజనా సౌమ్య తమ మధుర గానంతో ప్రేక్షకులను అలరించారు. భక్తి గీతాలు మరియు ప్రముఖ సినీ గీతాల ఫ్యూజన్‌తో వారు అందించిన సంగీత ప్రయాణం, పాత నలుపు-తెలుపు యుగం నుంచి ఆధునిక రంగుల యుగం వరకు విస్తరించి, అందరినీ ఆకట్టుకుంది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శంకర నేత్రాలయ అమెరికా బ్రాండ్ అంబాసిడర్ ప్రసాద్ రెడ్డి కాటం రెడ్డి మాట్లాడుతూ, కంటి చూపును తిరిగి ఇవ్వడం అనేది ఒక గొప్ప సేవ మాత్రమే కాకుండా, మనిషికి గౌరవం మరియు ఆశను తిరిగి ఇవ్వడం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కళాకారులు, వాలంటీర్లు, నిర్వాహకులు నెలల తరబడి కృషి చేశారు. ారాచీఖూరా కొలంబస్ టీమ్ ప్రతీ అంశాన్ని సమగ్రంగా ప్రణాళిక చేసి విజయవంతంగా అమలు చేసింది.

కొలంబస్ కోర్ టీమ్ మరియు అనేకమంది వాలంటీర్లు ఈ కార్యక్రమానికి విశేషంగా సహకరించారు. స్థానిక కమ్యూనిటీ నాయకులు మరియు సంస్థలు కూడా తమ మద్దతు అందించారు. ట్రెజరర్ మూర్తి రేకపల్లి, బోర్డ్ సభ్యులు డా. రెడ్డి ఉరిమిండి, ఆది మొర్రెడ్డి, మహిళా కమిటీ చైర్ రేఖా రెడ్డి మరియు ఇతరులు కీలక సహకారం అందించారు. మీడియా మరియు ప్రచార బాధ్యతలను శ్యామ్ అప్పాలి, వంశీ కృష్ణ ఎరువారం, రత్నకుమార్ కవుటూరు, గిరి కోటగిరి మరియు నీలిమ గడ్డమనుగు సమర్థంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం శంకర నేత్రాలయ ఖూూా సేవా లక్ష్యాన్ని మరింత బలపరిచింది.

# నాని సినిమా రిలీజ్ డేట్ మారిందా?

నాని, శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న 'ది ప్యారడైజ్' మీద అంచనాలు ఏ రేంజ్‌లో ఉన్నాయో చెప్పక్కర్లేదు. ఆగస్ట్ 21న సినిమాను థియేటర్లలోకి తీసుకు రావాలని టీమ్ ఫిక్స్ అయ్యింది. ఆగస్ట్ అంటే ఇంకా చాలా టైం ఉన్నట్టు అనిపించవచ్చు కానీ, ప్రాక్టికల్ గా ఆలోచిస్తే చేతిలో ఉన్నది కేవలం నాలుగున్నర నెలలే. నాని ఈ ప్రాజెక్ట్‌ను చాలా ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాడు. అందుకే ప్రమోషన్ల కోసమే కనీసం 25 రోజులు కేటాయించాలని గట్టి పట్టుదలతో ఉన్నాడట. ఈ సినిమాకు అనిరుధ్ సంగీత దర్శకుడు . ప్రస్తుతం అనిరుధ్ చేతి నిండా నాలుగైదు భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. ముఖ్యంగా 'జైలర్ 2' వంటి సినిమాలతో ఆయన బిజీగా ఉన్నాడు. ఒకవేళ శ్రీకాంత్ ఓదెల షూటింగ్ పూర్తి చేయడంలో ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా, అనిరుధ్ నుంచి ఆశించిన సమయం దొరకదు. ఆఖరి నిమిషంలో రీ-రికార్డింగ్ పెండింగ్ పడితే సినిమా పోస్ట్‌పోన్ అవ్వడం ఖాయం. అలాగే సెన్సార్ పనులు, ఇతర టెక్నికల్ వర్క్స్ అన్నీ జూలై ఆఖరికల్లా పూర్తి కావాల్సిందే. ఇక నాని సినిమాల పబ్లిసిటీ స్ట్రాటజీ గురించి మనందరికీ తెలిసిందే. 'దసరా', 'హాయ్ నాన్న', 'హిట్ 3' కోసం ముంబై నుంచి చెన్నై వరకు ఆయన చేసిన టూర్లు చిన్న విషయం కాదు. పాన్ ఇండియా లెవల్లో తన మార్కెట్‌ను పెంచుకోవడానికి నాని శ్రమిస్తున్నాడు. అందుకే 'ది ప్యారడైజ్' విషయంలో మళ్ళీ డేట్ మారకూడదని నాని కంకణం కట్టుకున్నాడు. తన వంతుగా షూటింగ్‌ను పరుగులు పెట్టిస్తున్నాడు. కాని లాస్ట్ మినిట్స్‌లో చెప్పలేమంటున్నారు. = సినిమాలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు మెయిన్ విలన్‌గా నటిస్తున్నారు. కయదు లోహర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ ఇంటెన్స్ డ్రామాలో నానికి, మోహన్ బాబుకు మధ్య వచ్చే సీన్స్ 'నెవర్ బిఫోర్' అన్నట్టు ఉంటాయట. ముఖ్యంగా ఈ సినిమా ఇంటర్వెల్ ఎపిసోడ్ గురించి ఇండస్ట్రీలో ఒకటే టాక్.. అది చూసిన వాళ్ళు 'ఇదేం మెంటల్ మాస్ రా బాబు' అని షాక్ అవుతున్నారట. శ్రీకాంత్ ఓదెల 'దసరా' కంటే రెట్టింపు స్థాయిలో ఈ సీన్లను డిజైన్ చేశాడని సమాచారం. మరి నాని-శ్రీకాంత్ కాంబినేషన్ ఎలాంటి రికార్డులు క్రియేట్ చేస్తుందో తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.





# పెద్దికి ప్లస్‌పాయింట్‌లు ఎక్కువే...!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా నటిస్తున్న భారీ పాన్ ఇండియా మూవీ -పెద్ది-. బుచ్చిబాబు సాన అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ మూవీని తెరపైకి తీసుకొస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమా ద్వారా రామ్ చరణ్ తన విశ్వరూపాన్ని మరోసారి చూపించినట్లు అభిమానులు సంతోషంగా ఫీలవుతున్నారు. రంగస్థలంలో చెర్రీ చూపించిన నటన ఎలా ప్రేక్షకులను ఆకట్టుకుందో, ఇప్పుడు పెద్దిలో కూడా అంతకుమించి మరో పవర్ ఫుల్ పాత్రతో మెప్పించబోతున్నారని అభిమానులు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. సినిమా ఇండస్ట్రీలో కంటెంట్ కు ప్రాధాన్యం పెరుగుతున్న ఈ సమయంలో, చరణ్ ఇలాంటి బలమైన కథలు, పాత్రలు ఎంచుకోవడం ప్రత్యేకంగా నిలుస్తోంది. ఇంత వరకు క్రికెట్ నేపథ్యంలో సినిమా ఉంటుందని అంతా భావించారు. ఇందుకు బలాన్ని చేకూరుస్తూ రామ్ చరణ్ కొత్త స్టైల్ బ్యాటింగ్‌తో రచ్చ చేసిన వీడియో నెట్టింట వైరల్‌గా మారి భారీ హైప్‌ని క్రియేట్ చేసింది. రెగ్యులర్ పంథాలో కాకుండా సరికొత్త స్టైల్లో చరణ్ బ్యాట్‌ని ఝుళిపించిన తీరు ప్రత్యేకంగా ఉండటంతో ఫ్యాన్స్, ఆడియన్స్ అంతా ఆశ్చర్యపోయారు. టీజర్‌లో ఒక్క సీనే ఇలా ఉంటే సినిమాలో ఎలా ఉంటుందో..చరణ్ ఏ స్థాయిలో అదరగొట్టాడో అని అంతా ఈ ప్రాజెక్ట్ కోసం ఆసక్తిగా ఎదురు చూడటం మొదలు పెట్టారు. ఈ నేపథ్యంలోనే బుచ్చిబాబు మార్చి 27న -పెద్ది పహిల్వాన్- పేరుతో వీడియో రిలీజ్ చేసి షాక్ ఇవ్వడంతో అంతా అవాక్కవుతున్నారు.

# సాకులు చెప్పడం సరికాదు.. మంగ్లీ పాడిన పాట కాంట్రావర్సీపై మహిళా కమిషన్ సీరియస్

ప్రేమ్ దర్శకత్వంలో రాబోతున్న మూవీ 'కేడీ: ది డెవిల్' . ఈ సినిమాలో కన్నడ నటుడు ధృవ సర్జా హీరోగా నటిస్తున్నారు. ఈ సినిమాలోని 'సర్కే చునార్ తేరీ సర్కే' పాట వివాదాస్పదమైన విషయం తెలిసిందే. దీనిపై విచారణకు హాజరుకావాలంటూ నోరా ఫతేహి, సంజయ్‌దత్‌లకు జాతీయ మహిళా కమిషన్ ఇటీవల సమన్లు జారీ చేసింది. అయితే ఈ విషయంపై నోరా వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశించింది అయితే ఏప్రిల్ 6న జరిగిన విచారణకు నోరా ఫతేహి తరపు లాయర్ హాజరుకావడంపై మహిళా కమిషన్ మండిపడింది. ఇందుకు ఏప్రిల్ 27 వరకు సమయం ఇచ్చింది.ఏప్రిల్ 8న సంజయ్ దత్ కూడా విచారణకు హాజరుకావాలని తెలిపింది. ఈ పాటలోని సాహిత్యం, విజువల్స్ మహిళల గౌరవానికి భంగం కలిగించేలా, పాటలోని సాహిత్యం అభ్యంతరకరంగా ఉందని కమిషన్ అభిప్రాయపడింది. దీనిపై దర్శకుడు ఇప్పటికే స్పందిస్తూ ఇది కేవలం వినోదం కోసం చేసిన పాట మాత్రమే అని ఎవరినీ కించపరిచే ఉద్దేశ్యము తమకు లేదని వివరణ ఇచ్చారు. ధృవ్ సర్జ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో నోరా ఫతేహీ, సంజయ్ దత్ కీలక పాత్రలు పోషించారు,ఏప్రిల్ 30న ఈ సినిమా విడుదల కానుంది.






LAKESCAPE™
Building Permission No: 4802/GHMC/SLP/2022-BP
TG RERA Registration No: P02400005724
rera.telangana.gov.in
CANDEUR
Build with Honesty
Where Everyday Living
Expands Beyond Your Home.
Outdoor Fitness Zone
Basketball Court
Grand Clubhouse
1 Lakh Sq. Ft. - G+11 Floors
Children's Play Area
Indoor Swimming Pool
47 Floors of Bliss
3 & 3.5 BHK Luxury Homes
1,909 - 2,416 Sq. Ft.
₹1.7 Cr* Onwards
T&C APPLY*
Enquire For More:
+91 9115 8888 44
Kondapur, Hyderabad
Next to Chirec International School
Scan for Website


Skyline
BUILDING PERMISSION NO. IIC/0582/2022
RERA NO. PO2400005946
www.rera.telangana.gov.in
CANDEUR
Build with Honesty
Ascending Above The Rest
6,250 - 11,999
Sq. Ft.
₹8.5 CR*
Onwards
T&C APPLY*
1 Sky Villa
Per Floor
59
Floors
13 Ft.
Ceiling Height
Scan for Website
Enquire For More:
+91 9115 8888 33
Financial District, Hyderabad
A rare blend of calm surroundings and city convenience